విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 24, జూన్ -2025 4 పేజీలు

టీడీపీ నేత శ్యామ్ రెడ్డిపై వైసీపీ దాడి

విశాలాంధ్ర-ముత్తుకూరు : టిడిపి యువజన విభాగం నాయకులు శ్యామ్‌రెడ్డిపై అదే గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు కత్తులతో దాడి చేసి గాయపరిచినట్టు టిడిపి వర్గాలు తెలిపారు. ఆదివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో మండలంలోని పంటపాలెం కు చెందిన శ్యామ్ రెడ్డి తన నివాసంలో ఉండగా అదే గ్రామ వైసీపీకి చెందిన కార్యకర్తలు బయటకు పిలిచి కత్తులతో దాడి చేసినట్టు స్థానిక నాయకులు తెలిపారు. వెంటనే అతనిని నెల్లూరులోని ఓ ప్రైవేటు హాస్పిటల్ తరలించి చికిత్స చేస్తున్నట్టు వారు తెలిపారు. సంఘటన తెలుసుకున్న వెంటనే స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రవినాయక్, ముత్తుకూరు కృష్ణపట్నం పోర్టు స్టేషన్ల ఎస్ఐలు విశ్వనాథరెడ్డి, శ్రీనివాసులు రెడ్డిలు తమ సిబ్బందితో సంఘటనా స్థానం చేరుకుని కొందరిని అదుపులోకి తీసుకుని ఉన్నట్లు పోలీసుల సమాచారం. అయితే స్థానికంగా ఎలాంటి ఆహ్వాని సంఘటన జరగకుండా ముందస్తు పోలీస్ పిక్ గ్రామంలో ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అయితే శ్యామ్ రెడ్డి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని ప్రాణాపాయం లేకపోవచ్చని టిడిపి శ్రేణులు తెలిపారు. అలాగే వైసిపి కార్యకర్తలు తమ యువజన నాయకుడి పై దాడి చేయడం విచారకరమని టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పంటపల్లిలో ఆదివారం అర్ధరాత్రి నుండి పోలీసు టికెట్ కొనసాగుతోంది. అలాగే ఇప్పటివరకు ఈ గ్రామంలో రాజకీయ కక్షలు అనేది లేవు మొదటిసారిగా ఇలాంటి సంఘటన జరగడంతో ఇరు పార్టీల నాయకులు ఒక్కసారిగా ఆశ్చర్యపోతున్నారు.

నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం -మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : చేజర్ల మండలం పెరుమాళ్లపాడు వ్యవసాయ క్షేత్రంలో ఆత్మకూరు నియోజక వర్గ పరిధిలోని 32 మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 31.50 లక్షలు విలువైన చెక్కులు పంపిణీ చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగానిలుస్తున్నారు కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఈ ఏడాది కాలంలోనే ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో 322 కుటుంబాలకు 3.40 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేశాంఎన్టీఆర్ వైద్య సేవ పథకం వర్తించకుండా, కార్పొరేట్ వైద్యం చేయించుకున్న కుటుంబాలకు ఆసరాగా ఇంటి పెద్దగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేస్తున్న గొప్ప మానవతావాది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధిత కుటుంబాల తరపున సీఎంకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలు సంతృప్తిగా అర్జీలను పరిష్కరించాలి : జేసీ కార్తీక్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజలు సంతృప్తిచెందేలాఅర్జీలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.జేసీతో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, సర్వేరికార్డుల ఎడి నాగశేఖర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూవివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధానంగా భూసమస్యలు,ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.ప్రతిఅర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యనుఎందుకు పరిష్కరిం చలేక పోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. పేదల భూములను ఆక్రమించిన రిటైర్డ్ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి నగరంలోని వేదాయపాలెం చంద్రమౌళి నగర్లో సర్వేనెంబరు 78/2లో గతంలో పేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని రిటైర్డ్ ఉద్యోగి పోగుల విజయసేన్‌కుమార్ నకిలీ డాక్యుమెంట్లతో ఆక్రమించి బిల్డింగ్ నిర్మించి అమ్మేందుకు ప్రయత్ని స్తున్నారని, వెంటనే ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని చేకూరి సురేష్ అనే అర్జీదారుడు పిజిఆర్‌ఎస్‌లో అర్జీ అందించారు. అనేకసార్లు ఈ రిటైర్డ్ ఉద్యోగి ఆక్రమణలపై నెల్లూరు రూరల్ మండల తహశీల్దారు కార్యాలయ అధికారులకు ఫిర్యాదు చేసిననూ పట్టించుకోవడం లేదని, వెంటనే అధికారులు

2

అక్రమ లేఔట్లకు అడ్డుకట్ట వేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అక్రమ లేఔట్లకు అడ్డుకట్ట వేయాలని సిపిఐ జిల్లాకార్యదర్శి దామా అంకయ్య డిమాండ్‌చేశారు. నెల్లూరు ఆర్డిఓ కార్యాలయంలో సోమవారం సిపిఐ బృందంతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం దామా అంకయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమీ ప్రభుత్వం నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాలు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పి రెవెన్యూ శాఖలో ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసి పేదవారికి అందజేస్తామన్నారు. అయితే 1నుండి 12వ డివిజన్ వరకు ప్రభుత్వ భూములు ఆక్రమణ చేసి లేఔట్లు ఇష్టానుసారంగా వేసి ఉన్నారు. ఇదే విషయమై ఎన్నోసార్లు కలెక్టర్‌ను,ఆర్డీవోని ప్రభుత్వ అధికారులు కలిసి ఎన్నో అర్జీలు ఇచ్చిన కూడా ప్రయోజనం లేదు. ప్రభుత్వ భూము లు ఆక్రమించుకుని ఏదేచ్ఛగా లేవట్లేసి కోట్ల రూపాయలు సంపాదిస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం ఇప్పటికైనా అక్రమ లేఔట్ల పైన ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షాన్వవాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నందిపోగు రమణయ్య, సుబ్బరాయుడు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానిదంతా అబద్దపు హామీలే

వైసీపి యువత పోరులో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీవ్ర విమర్శలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు వైఎస్సార్సీపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు,కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన యువతపోరుకు భారీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమానికివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి యువజన పోరు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం యువతకు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తూ యువత రోడ్డుమీదకు వచ్చిందంటే అందుకు కారణం కూటమి ప్రభుత్వం గత సంవత్సర కాలంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిర్లక్ష్యం చేసి ఉద్యోగాలు కల్పించలేదన్నారు. డీఎస్సీ అమలు చేయలేదు, ఎన్నికల హామీలు ఇచ్చిన విధంగా రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పేరే కానీ నేటికి అది ఆచరణలో లేకపోవడం వలన ఈరోజు యువత రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనికి కారణం కూటమిప్రభుత్వమన్నారు. ఈ నిరసన ర్యాలీలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు, ఊటుకూరు నాగార్జున వినూత్న రీతిలో రిక్షా తొక్కుతూ యువత పడుతున్న ఇబ్బందులపై నిరసన తెలియజేశారు. ఓల్డ్ జడ్పీ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు యువత ప్రభుత్వవ్యతిరేక నినాదాలతోర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకొని అక్కడ జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు,కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, వైసీపి యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్ మాట్లాడుతూలు.నిరుద్యోగ భృతి పేరుతో బాబు చంద్రబాబు యువతను దగా చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు పెడుతున్నప్పటికీ.. చంద్రబాబు చేత తల్లికి వందనం అమలు చేయించిన ఘనత వైసీపి యువజన విభాగానిదేనన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం మెడలు వంచి యువతకు నిరుద్యోగ భృతికూడా అందే విధంగా పోరాటం చేస్తుందని తెలిపారు. ఈరోజు వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు యువత పోరు కార్యక్రమాన్ని జిల్లాలో దిగ్విజయంగా నిర్వహించామన్నారు.చంద్రబాబు చేస్తున్న అన్యాయాలకు యువతతో పాటు విద్యార్థులుకూడా ఎంతో నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయక పోవడంతో చదువు పూర్తి చేసుకొన్న

2

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని ఆదేశాలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదికలో మొత్తం 96 ఫిర్యాదులు వచ్చాయి.వేదాయపాలెం పరిధికి చెందినటువంటి రెండు కుటుంబ సభ్యులను,నెల్లూరు టౌన్ కి చెందిన పద్మయ్య,కిరణ్ కుమార్‌అనే పరిచయస్థుల ద్వారా తిరుచ్చికి చెందిన సాలా ఉద్దీన్, నెల్లూరుకి చెందిన శివకుమార్ అనే ఏజెంట్లు ద్వారా,నెల్లూరులోని బ్యాంకులలో ఉన్న మీ నగలను విడిపించి, తిరుచ్చిలోని కెజిజి ఇన్వెస్ట్మెంట్ అనే సంస్థలో పెట్టి, ఎటువంటి వడ్డీ లేకుండా, మీ అసలు నగదు తెచ్చిన వెంటనే మీ నగలను ఇస్తామని నమ్మించి, ఒకరి వద్ద 30 సవర్లు, మరొకరు వద్ద 35 సవరలు తీసుకొని, ప్రస్తుతం నగదు కడతామని చెప్పినా నగలు తిరిగి ఇవ్వడం లేదని, మోసపోయామని, విచారించి న్యాయం చేయాలని కోరారు.ఉలవపాడు పరిధికి చెందినటువంటి మహిళను అదే ప్రాంతానికి చెందిన శశి అనే వ్యక్తి తనకు తెలియకుండా ఇన్స్టాగ్రామ్ లో రెండు ఐడీలను క్రియేట్ చేసినట్లు, తనను పెళ్లి చేసుకోవాలని వేధిస్తున్నాడని, తన గురించి తన బంధువులకు అసభ్యకరమైన మెసేజ్ లు పెడుతున్నట్లు, కళాశాల, ఊర్లో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.దుత్తలూరు పరిధికి చెందిన మహిళ కుమార్తెను, అదే ప్రాంతానికి చెందిన చింటూ, సుదీర్, జయకృష్ణ అనే వ్యక్తులు తన కుమార్తె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం మాకు తెలియకుండా తన ఫోటోలు తీసినట్లు విచారించి న్యాయం చేయాలని కోరారు.నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళను అదే ప్రాంతానికి చెందిన ముత్యాల శివ అనే వ్యక్తి తన శారీరకవాంచ తీర్చమని మానసికంగా వేధిస్తున్నాడని లేదంటే సోషల్ మీడియాలో తన గురించి అసభ్యంగా పెడతానని బెదిరిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.బుచ్చి పరిధికి చెందినటువంటి వ్యక్తి, తన భార్య జనవరి నుండి కనిపించడం లేదని, బుచ్చి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు, ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు.వివి పాలెం పరిధికి చెందిన మహిళను తన భర్త, మామ చెడు అలవాటుకు లోనై తనని, తన పిల్లల్ని పట్టించుకోకుండా వేధిస్తున్నారని, ఇంటి నుండి గెంటివేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామన్నారు.

కూటమి ప్రభుత్వానిదంతా అబద్ధపు హామీలే

(మొదటిపేజీ తరువాయి)
విద్యార్థులు కళాశాలల నుంచి సర్టిఫికెట్లు తీసుకోలేక.. ఎన్నోఇబ్బందులుపడుతున్నారన్నారు. వైఎస్ఆర్సిపి ఇచ్చిన ఒక పిలుపుతో.. జిల్లా నలుమూలల నుంచి యువత ఉప్పెనలా యువత పోరు కార్యక్రమానికి తరలి రావడం జరిగిందన్నారు కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది కాలం పూర్తవుతున్నప్పటికీ.యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా చంద్రబాబు అమలు చేయలేదని అన్నారు. అధికారంలోకి రాగానే యువతకు 3వేల రూపాయల నిరుద్యోగ భృతి, ఏడాదికి 5 లక్షల ఉద్యోగాలు.. కల్పిస్తామని చెప్పిన చంద్రబాబు.. ఈరోజు ఆ హామీలన్ని మరచి.. అధికారంలోకి రాగానే యువతను వెన్నుపోటు పొడిచారని అన్నారు. చంద్రబాబు నాయుడి జీవితం అబద్దాల పుట్ట అని అన్నారు. ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు దుర్మార్గపు పాలనపై పుస్తకం విడుదల చేయడం జరిగిందని.. అదే చంద్రబాబు జీవితంలో ఇప్పటివరకు చేసిన తప్పులను లెక్కిస్తూ పుస్తకాలను రచిస్తే.. అబద్ధాలు చంద్రన్న మోసాల-బాబు అని ఊరికో లైబ్రరీ పెట్టాల్సి వస్తుందన్నారు. రెండు లక్షల 50 వేల మంది వాలంటీర్లకు.. అబద్ధపు హామీలు ఇచ్చి మోసం చేశారని అలాగే ఏడాదికి ఐదు లక్షల ఉద్యోగాలు ఇస్తామని యువతను చంద్రబాబు మోసం చేశారని తెలిపారు.రాష్ట్రంలో ఆడబిడ్డలపై హత్యలు,మానభంగాలు పెచ్చుమీరిపోయాయనివాటిని నిలువరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరి మార్చుకొని నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని.. లేదంటే భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి మరింత ఉధృతంగా పోరుబాట సాగిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్జీలను పరిష్కరించాలి : జేసీ కార్తీక్

(మొదటిపేజీ తరువాయి)
స్పందించి కోట్లాది రూపాయల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని అర్జీని అందించారు. విద్యాహక్కు చట్టం ద్వారా పాఠశాలలో సీటు ఇప్పించండివిద్యాహక్కుచట్టం ఆర్టిఈ యాక్ట్ ప్రకారం తమకుమార్తె గోనుగుంట దేవిక 1వతరగతిలో ఉచితంగా ప్రవేశం పొందేందుకు సెలెక్ట్ అయినట్లు, శ్రీ చైతన్య ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో సంప్రదించాలని ఫోన్‌కు మెసెజ్ వచ్చిందని, అయితే ఆ పాఠశాల వారు తమ పాపను చేర్చుకోకుండా, ఫీజులు కట్టి చేరాలని ఇబ్బందులు పెడుతున్నారని పి.భవాని అనే మహిళ పిజిఆర్ఎస్‌లో అర్జీ అందజేసింది. ఈ విషయమై అధికారులు చైతన్య పాఠశాల వారితో మాట్లాడి తమ పాపకు ఆర్టిఈ యాక్ట్ ప్రకారం అడ్మిషన్ ఇప్పించాలనిఆమెవిన్నవించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 399 అర్జీలను ప్రజలుఅందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 142, మున్సిపల్‌శాఖకు సంబంధించి 39, సర్వేకు 44, పంచాయతీరాజ్‌శాఖకు 32, పోలీసుశాఖకు 39 అర్జీలు అందాయి.ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన జాయింట్ కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై పోలీస్‌లకు పిర్యాదు

విశాలాంధ్ర-కావలి : నెల్లూరు జిల్లా కావలిలో ది కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా ప్రసాద్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులతో కలిసి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో సీఐ ఫిరోజ్ ఫిర్యాదు చేశారు. లైసెన్సులు కట్టాలి మేము ఫుడ్ తూనికలు కొలతలు మున్సిపాలిటీ అధికారులమంటూ రానా చౌదరి అనే వ్యక్తి నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నాయని ఫోన్ పే ద్వారా డబ్బులు వేయాలంటూ బెదిరిస్తున్నారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సిఐ ను కోరారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బల్లా ప్రసాద్ వ్యాపారస్తులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు తిరుపాలు, కమిటీ మరియు అసోసియేషన్ సభ్యులు పాదర్తి నాగరాజు పాల్గొన్నారు.

కలువాయి వాహనాలను తనిఖీ చేసిన ఆర్‌టిఓ రాములు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి బస్టాండ్ సెంటర్ లో వాహనాలను సోమవారం ఆత్మకూరు ఆర్‌టిఓ రాములు తనిఖీ చేశారు.సరైన పత్రాలు లేని రెండు ద్వి చక్ర వాహనాలకు,అధిక లోడ్ తో వెళ్తున్న లారి కి,రెండు స్కూల్ బస్ ,ఒక ఆటో మొత్తానికి 50 వేలు ఫైన్ వేసినట్లు తెలిపారు.నిబంధనలు పాటించని స్కూల్ బస్ ల సంచారం అందించాలని స్కూల్ పిల్లల తల్లిదండ్రులకు తెలియజేస్తూ కౌన్సిలింగ్ ఇచ్చారు.ద్వి చక్ర వాహనం నడిపేటపుడు కచ్చితంగా హెల్మెట్ వాడాలని ,లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.సెల్ ఫోన్ డ్రైవింగ్ ప్రాణాపాయం అని అన్నారు, వాహనదారులు కచ్చితంగా సరైన పత్రాలు కలిగి ఉండాలని ఆయన తెలిపారు.

రూ.24.63 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పురపాలక సంఘం లో జరిగే అభివృద్ధి పనులకు ప్రజలందరూ సహకరించాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కోరారు.కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు లిఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు.కందుకూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ యువ నాయకులు మంత్రి నారా లోకేష్ సహకారంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలియజేశారు..కందుకూరు మండలంలోని అన్ని గ్రామాలకు త్రాగునీరు అందించేందుకు 22 కోట్ల రూపాయిలతో టెండర్లు పిలవటం జరిగిందని తెలియజేశారు.అలాగే గత ప్రభుత్వ నిర్లక్ష్యపాలనతో వ్యవసాయ రంగం నష్టపోయిందని గుర్తు చేస్తూ ప్రస్తుతం ప్రతి నియోజకవర్గానికి సుమారు 3కోట్ల రూపాయలు నిధులను నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణ కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించామని తెలిపారు... మాజీ ముఖ్యమంత్రి హోదాలో జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో రప్పా రప్పా నరుకుతానంటే మంచిదే కదా అంటూ జగన్ మాట్లాడటం రౌడీయిజం హింసను ప్రేరేపించేలా ఉన్నాయని, జగన్ పరామర్శ యాత్ర పేరుతో రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు...ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత ప్రధానమైన బాధ్యతగా భావిస్తూ, ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అనేక మంది నిరుపేదలకు ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాకుండా, వైద్యం చేయించుకున్న బాధితులకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంత మొత్తంలో అయినా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే తెలియజేశారు..కందుకూరు నియోజకవర్గంలో ఇప్పటికే 3 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసి చెక్కులను బాధితులకు అందించామని తెలిపారు. సోమవారం మరో 27 మందికి రూ.24,63,000 అందజేశారని తెలిపారు.ఇంత మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు ఉప్పుటూరు శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అనంతపురం ఎమ్మెల్సీ శివరామి రెడ్డి కాకాణి గోవర్ధన్ రెడ్డితో ములాఖత్

విశాలాంధ్ర-నెల్లూరు:నెల్లూరు సెంట్రల్ జైల్లో అనంతపురం ఎమ్మెల్సీ శివరామి రెడ్డితో కలిసి ఎమ్మెల్సీపర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిమాజీ మంత్రికాకాణి గోవర్ధన్ రెడ్డితో ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డిని పరామర్శించిపలువిషయాలు చర్చించారు.

సమస్యలను పరిష్కరించాలని సర్వేయర్ల నిరసన

విశాలాంధ్ర -తోటపల్లి : గూడూరు మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం తమ సమస్యలను పరిష్కరించమని మండల సర్వేయర్ సంఘ అధ్యక్షుడు టీ కార్తిక్ తహసిల్దార్ పద్మావతికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తాము గ్రేడ్ 2 సర్వేయర్లుగా మార్చినప్పటికీ సరియైన వేతనంలో లభించడం లేదని తెలిపారు. ఉద్యోగుల విధులపై సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్ చైతన్య షేక్ నయాజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణి

విశాలాంధ్ర-రాపూరు :గోనుపల్లిలోని కరుణా మయి విద్యాలయంలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, మెటిరియల్, నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం రాపూరు మం డల విద్యాశాఖాధికారి గూడూరు. శ్రీనివాసులు చేతుల మీదుగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ అశ్రమం సేవలను ప్రశంసించారు పిల్లలకు అందిస్తున్న విద్యా,ఫ్రీ యూనిఫారం,ఫ్రీ బ్యాగలు, నిర్వి రామంగా అందిస్తున్న అశ్రమం నిర్వాహకులైన విజయభరత్ అభినందించారు.

అలా వచ్చారు.. ఇలా వెళ్లారు.. ఇదీ మైనింగ్ శాఖాధికారులు తీరు.!

విశాలాంధ్ర- కలువాయి : సోమవారం విశాలాంధ్ర జాతీయ దిన పత్రికలో కోటూరుపల్లిలో తెల్లరాయి దందా, మామూళ్ల మత్తులో అధికారులు అనే వార్త ప్రచురితం అయ్యింది. దీంతో జిల్లా స్థాయి అధికారులు స్పందించి మైనింగ్ ఆర్ఐని పంపించగా అలా వచ్చి ఇలా వెళ్లారు. విశాలాంధ్ర చరవాణి ద్వారా ఆర్ఐ స్వాతిని సంప్రదించగా మైనింగ్ ఏడి ఆదేశాల మేరకు,ఫీల్డ్ వెరిఫికేషన్, వీఆర్వో స్టేట్మెంట్ తీసుకున్నామని తదుపరి చర్యలు మైనింగ్ ఏడి సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. అయితే గ్రామంలోని పొలాల్లో 10 అడుగుల నుండి 20 అడుగుల వరకు భారీ యంత్రాలతో గుంతలు తవ్వి తెల్ల రాయిని బయటికి తీస్తున్న కళ్ళకి కట్టినట్టు కనిపిస్తున్న కూడా వచ్చిన అధికారులకి మాత్రం పొలంలో మొక్కలు జామాయిల్ వేస్తున్నామనిఅబద్ధపు స్టేట్మెంట్లతో స్థానిక అధికారులతో కుంభకై ఈ దందా సాగిస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు.

నాదెళ్ల వెంకట సుబ్బారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు :కందుకూరు మండలం కోవూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుబ్బారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాదెళ్ల వెంకట రమణయ్య, గోచిపాతల మోషే, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, రెబ్బవరపు మాల్యాద్రి, ముప్పవరపు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు మరి ఇతర నాయకులు పాల్గొన్నారు.

SOUTH INDIAN Bank
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, రీజినల్ ఆఫీస్, హైదరాబాద్. నం.157/6, మొదటి అంతస్తు, సిహెచ్ఎఐ కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్-500 009.

సవరణ

విశాలాంధ్ర నెల్లూరు జిల్లా ఎడిషన్‌లో శ్రీ పాబోలు రామకృష్ణ, శ్రీ పాబోలు దుర్గా ప్రసాద్‌కు సంబంధించి డి.21-06-2025న ప్రచురితమైన నోటీసునందు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 సెక్షన్ 13 (2) కింద నోటీసు జారీ చేస్తున్నట్లు తప్పుగా ప్రచురితమైంది. దీనిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 సెక్షన్ 13 (8)గా చదువుకొనగలరు.
హైదరాబాద్ అధీకృత అధికారి (చీఫ్ మేనేజర్)

శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మహోన్నతమైన దేశభక్తుడు

విశాలాంధ్ర-కావలి : జాతీయ సమైక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుబడిన మహానేత, విద్యావేత్త, ప్రముఖ రాజనీతిజ్ఞుడు, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి బలిదాన్ దివాస్‌ను పురస్కరించుకొని బీజేపీ కావలి పట్టణ శాఖ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ జనసంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ నడిపించిన బాటలో బిజెపి పయనిస్తుందని తెలిపారు ఆయన జీవితం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు ఆయన ఆలోచన విధానాలు ముందు చూపుకు నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకోసాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, అంచిపాక కమల ,జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం, అసెంబ్లీ కన్వీనర్ సి వి సి సత్యం, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు,జీఎస్టీ మండలి సభ్యులు అమరా వెంకట సుబ్బారావు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పరుసు మధు, బి.మాల్యాద్రి, మందా శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ ,గుడివల్లి ప్రసన్నకుమార్ ,కార్యదర్శి మట్ట మల్లికార్జున, మంగమూరు వెంకటరెడ్డి, వాయిగండ్ల వెంకట సుధీర్, పసుపులేటి సుధాకర్, మేదరమెట్ల మణిదీప్ ,దేవాండ్ల రాకేష్, పంది వెంకట మేఘనాథ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్ర వాతావరణాన్ని కృషి చేయాలని జనసేన వినతి

విశాలాంధ్ర -మనుబోలు: పరిశుభ్ర వాతావరణాన్ని కృషి చేయాలని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఎంపీడీవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పంచాయతీలలో అధ్వానంగా కాలవలను నిర్మించి మురుగునీరు పోయేందుకు వసతి లేకుండా కాలువల్లో నిలిచిపోయి ప్లాస్టిక్ వ్యర్థాలు చేరి దోమలు విపరీతంగా పెరిగిపోయి, ప్రజలు అంటురోగాలతోఅల్లాడిపోయే పరిస్థితి, కాబట్టి కూటమిలో భాగంగా పంచాయతీ కాలువలు అన్ని కూడా క్లీన్ చేసి వారానికి ఒక్కసారి బ్లీచింగ్ కొట్టించాలని %వీూణూ% కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. దీనిపై స్పందించి త్వరితగతిన పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగం ద్వారా పూర్తి స్థాయిలో ప్రజలకి అందుబాటులో ఉండే విధంగా పనులు చేపించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో %ూవీజ% డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, వెంకటాచల మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, మండల నాయకులు గండు ఆనంద్, కంటే సుధాకర్, శరత్ బాబు, నరసింహులు, నవీన్ ఇంద్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈశ్రమ రిజిస్ట్రేషన్ చేయండి : మెప్మా పిడి లీలా రాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అసంఘటితరంగ కార్మికులైన వారందరికి ఈ శ్రమ రిజిస్ట్రేషన్ చేయాలనీ. 16 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలలోపు వయసు కలిగిన పురుషులు మహిళలకార్మికులను ఈ శ్రమ రిజిస్ట్రేషన్ ద్వారా వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ బి లీలా రాణి అన్నారు. ఈరోజు డీజీ లక్ష్మీలకు ఈ శ్రం రిజిస్ట్రేషన్ పై అవగాహన కార్యక్రమం కల్పించి వారికి బయోమెట్రిక్ మిషన్లను అందజేశారు,ఈ శ్రమ రిజిస్ట్రేషన్ ఎలా చేయాలా ఎవరికి చేయాలా, దానివలన ప్రయోజనాలను వివరించారు. రిజిస్ట్రేషన్ ద్వారా అసంఘటిత కార్మికులను అందరిని ఈ శ్రమ కింద చేర్పించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని అందులో డీజీ లక్ష్మీలో పాత్ర చాలా కీలకమన్నారు. డిజి లక్ష్మీలుగా గుర్తింపబడును వారికి విధులు బాధ్యతలను గురించి తెలియజేసి, ఈ శ్రమ అనేటువంటి పథకాన్ని ప్రజల్లోకి తీసుకుపోవటంలో డీజే లక్ష్మీలో కీలకంగా వహిస్తారని ప్రతి పేద మహిళా ను రిజిస్టార్ చేయాలన్నారు. కార్మికులు అందరికి కూడా ఈశ్రమం రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయవలెనని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐబి అంకయ్య ఐటి శంకర్ ప్రసాద్, సి ఎం ఎం జరినా పాల్గొన్నారు

బాలికకు అండగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం కాకర్లదిబ్బలో జరిగిన ఘటనలో తీవ్రంగా గాయపడిన చెంచమ్మ అనే బాలికకు వేమిరెడ్డి దంపతులు అండగా నిలిచారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలిక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బాలిక పరిస్థితిని తెలుసుకున్న వెంటనే.. స్థానిక నాయకులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో టిడిపి నేతలు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పవన్ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ ఇంతియాజ్ తదితరులు బాలికను ఇందుకూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అపోలో ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యసేవలు అందిస్తున్నారు. కుడితిపాలెం కాకర్లదిబ్బలో బాలికపై బంధువులు దారుణంగా దాడి చేసి వాతలు పెట్టగా.. ఈ ఘటనను ఎమ్మెల్యే ప్రశాంతమ్మ తీవ్రంగా పరిగణించారు. దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని

సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే బాలిక పరిస్థితినిఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని చెప్పారు.బాలికకు అన్నివిధాలా అండగా ఉంటామని ఆమె వెల్లడించారు.

ఎమ్మార్వోను కలసిన బిజెపినేతలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల బిజెపి నేతలు తాహసిల్దార్ రమాదేవి ను, డిటి ప్రదీప్ ను అదేవిధంగా అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటకిష్ట ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి సాలువతో సత్కరించారు. అనంతరం బిజెపి నేత వాసిరెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ మండల బిజెపి నాయకులు అందరూ తాహ సిల్దారును కలిసి గ్రామాల్లో ఉండే రెవిన్యూ సమస్యలపై చర్చించామని ఆమె రెవెన్యూ సంస్థల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా వ్యవసాయ అధికారి ను కలసి గత సంవత్సరంలో యూరియా సమస్య వచ్చిందని రాబోయే సంవత్సరానికి యురియా సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులను కలవడం సంతోషంగా ఉందన్నారు. ఆయా శాఖల అధికారులు ఆయా శాకల సమస్యలను వారి దృష్టికి తీసుకు వెళ్ళామని అందుకు అధికారులు స్పందించి మండల ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని విధాల సేవలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోలా శీను, వెంకయ్య ,తదితర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రశాంతమ్మ చొరవతో పారిశుద్ధ్య చర్యలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి చొరవతో కొడవలూరు మండలం మానేగుంట పాడు ఎస్టి కాలనీలో అధికారులు పారిశుధ్య చర్యలు చేపట్టారు. మానేగుంట పాడు ఎస్టీ కాలనీలో అపరిశుభ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో వెంటనే స్పందించిన ఎంఎల్ఏ మండల ఎంపిడిఓ దృష్టికి తీసుకువెళ్లి పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆదేశాలతో అధికారులు గ్రామానికి వెళ్లి కాలువల్లో పూడిక తీయించారు. పారిశుద్ధ్య చర్యలు తీసుకున్నారు. గ్రామాల్లో రోగాలు వ్యాప్తి చెందకుండా పకడ్బంది చర్యలు చేపట్టారు. త్వరలో కాలనీలో నూతన మురుగు కాలువలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ మేరకు అంచనాలు తయారు చేయించామని, త్వరలో కాలువల నిర్మాణం చేపడతామని వివరించారు.

కలువాయి ఎస్ఐగా కోటయ్య

విశాలాంధ్ర-కలువాయి:కలువాయి మండలం ఎస్ఐ గా ఎస్.కోటయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు, ఇక్కడ గతంలోపనిచేస్తున్న ఎస్ ఐ సుమన్ వి ఆర్ కు బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు కండలేరు ఎస్ ఐ రామకృష్ణ ఇంచార్జి గా కొనసాగారు. ఉన్నత అధికారులు ఆదేశాలు , న్యాయబద్ధం గా వచ్చిన ప్రతి కంప్లైంట్ క్షుణ్ణంగా విచారించి ఫ్రెండ్లీ పోలీస్ పట్ల ప్రజలకు చెరువుగా ఉంటానని తెలిపారు.

రాపూరులో ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దీవాన్

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులో శ్రీ శ్యామప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దీవస్ ఘనంగా నిర్వహించారు. దేశం కోసం తమ ప్రాణాలను తృణ పాయంగా సమర్పించిన మహనీయుడు.గొప్ప విద్యా వేత్త,గొప్ప దేశభక్తుడు. అప్పటి పార్లమెంట్ లో కాశ్మీర్ గురించి మాట్లాడుతూప్రత్యే క జెండా, ప్రత్యేక, రాజ్యాంగం, ప్రత్యేక ప్రధానమంత్రి, 370 ఆర్టికల్ గురించి మాటాడారు.జమ్మూ చలో సత్యాగ్రహాలు అనుమతులు లేకుం డా జమ్మూ వైపు కదిలాయి.ఆయన మరణించేరవరకు ప్రభుత్వ నిర్బం ధంలో ఉన్నారు. దేశం కోసం మరణించిన గొప్ప దేశభక్తుడు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజ క వర్గం బీజేపీ ఇంచార్జి ఎస్ఎస్ ఆర్ నాయుడు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మండల బీజేపీ అధ్య క్షులు దూడల పెంచలయ్య, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సామర్లజయ సింహ,మండల ఉపాధ్యక్షులు కరి పెం సుబ్రహ్మణ్యం,మహిళా నాయకురాలు లక్ష్మి, కుంచం పెంచలయ్య, జనార్దన్ పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-కావలి: నెల్లూరు సెంట్రల్ జైలు ఇన్చార్జి సూపర్డెంట్ ఎస్.వెంకటేశ్వరరావు బదిలీపై రాజమండ్రి వెళుతున్న సందర్భంగా సెంట్రల్ జైలు సోషల్ ఇంక్యుబేషన్ సెంటర్ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి కలిసి వారి సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపినారు. ఎస్. వెంకటేశ్వరరావు జిల్లా సబ్ జైళ్ళ అధికారిగా, సెంట్రల్ జైలు ఇన్చార్జి సూపర్డెంట్ గా పనిచేసి జిల్లా జైళ్ళ శాఖకు అంకితభావంతో సేవలందించి బదిలీపై వెళుతున్న సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ అభినందనలతో సత్కరించారు.

పగలు ట్రాక్టర్లు..రాత్రి లారీలు యదేచ్ఛగా మట్టి రవాణా.!

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు : మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో గత రెండు రోజుల నుంచి పగలు ట్రాక్టర్లు,రాత్రులు లారీలు తోలుతున్న పట్టీ పట్టనట్లు అధికారులు ఉండడం,ప్రజలకు అనేక అనుమానాలకు తావిస్తోంది. సంఘటన వివరాలు సంబంధిత వ్యక్తులను అడిగితే మమ్మల్ని మానాయకులు తోలుకోమని ఇచ్చాడని చెబుతుండడం విశేషం? గత ఐదు సంవత్సరాల నుంచి మట్టితోలకానికి వ్యతిరేకించిన స్థానిక నేతలు నేడు వారి గవర్నమెంట్ లో నిమ్మకు నీరు ఎత్తకుండా ఉండడం చూసి ప్రజలు నూరేళ్ళు పెడుతున్నారు. ఎవరు వచ్చినా దోచుకోవడం, దాచుకోవడం తప్ప మమ్మల్ని పట్టించుకునే వారు లేరని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు. దీనిపై శ్రద్ధ తీసుకొని మట్టి తోలకంపై కఠిన చర్యలు తీసుకొని వెంకన్నపాలెం గ్రామ రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గ్రీవెన్స్ డే కి నాలుగు అర్జీలు



విశాలాంధ్ర-కలువాయి : మండల తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే లో నాలుగు అర్జీలు వచ్చినట్లు వాటిలో రెండు రేషన్ కార్డులకు సంబంధించి, అడంగల్ కరప్షన్, పట్టాదార్ ఆధార్ సీడింగ్ కొరకు, అర్జీలు ఇచ్చినట్లు తాసిల్దార్ శ్యాంసుందర్ రాజ తెలిపారు.

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు-సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రజా సమస్యల పరిష్కారం బాధ్యత మాది ఏ కష్టం వచ్చినా చెప్పుకునేందుకు అందుబాటులో ఉంటాంఅనిసోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,శృతి రెడ్డి అన్నారు.సర్వేపల్లి ప్రజలు మాపై చూపుతున్న ఆదరణ,అభిమానాలకు రుణపడి వుంటామన్నారు. వెంకటాచలం మండలం ఈదగాలిలో ఇంటింటి పర్యటనలో వారు మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ప్రజా సమస్యలపై సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులను అడిగి తెలుసుకున్నారు. ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి అన్ని సంక్షేమ పథకాలు అద్భుతాయని ఇందులో ఇటువంటి రాజకీయాలు లేవని ఎన్నికల తరువాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలిస్తున్నదని ఎవరెన్ని రాజకీయాలు చేసినా సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వానికి అండదండగా ఉన్నారు అనుటలో సందేహం లేదన్నారు.

విజయ డెయిరి ఉద్యోగుల వయోపరిమతి పెంపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు విజయ డెయిరిలో పనిచేస్తున్న సిబ్బంది ఉద్యోగ వయోపరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు పెంచుతూ విజయ డెయిరి పాలక మండలి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సోమవారం వెంకటేశ్వరపురంలోని విజయ డెయిరి కార్యాలయంలో చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అధ్యక్షతన పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డెయిరిలో పనిచేస్తున్న సిబ్బంది ఉద్యోగ వయోపరిమితిని 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు పెంచుతూ డెయిరి చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి తీసుకున్న నిర్ణయానికి పాలకమండలి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఇందుకు డెయిరి చైర్మన్, బోర్డు సభ్యులకు డెయిరి సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసీ హర్షం వ్యక్తం చేశారు.

వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో సిమెంట్ బల్లలు పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి సూచనతో కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్, కందుకూరు వనిత క్లబ్ ఆధ్వర్యంలో డోన్ టు డస్క్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవియన్, డైమండ్ స్టార్ కేసీజీఎఫ్ హనుమాన్ శెట్టి సీతారామయ్య, గెస్ట్ ఆనర్ గా వాసవియన్ 3 కే సి జి యఫ్ తమ్మన పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోశాలలో గరుకు స్థంభం ఏర్పాటు చేశారు. పాఠశాలలో పేద విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు, దివ్యాంగుల పాఠశాలలో మంచము, పరుపు, సిమెంటు బల్లలు, టిఆర్ఆర్ కళాశాలలో సిమెంట్ బల్లలు అందజేసి మొక్కలు నాటారు. చెప్పులు కుట్టుకుని జీవనం సాగించే ఒకరికి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరి వాసవి క్లబ్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సంయుక్త సేవా సంస్థ 10వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-కావలి : సంయుక్త నృత్య కళానిలయం 2వ వార్షికోత్సవమ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా శాసన సభ సభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణా రెడ్డి రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు యాదవ్, బుల్లితెర, సినీ నటులు,వాసుదేవ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటిగా నృత్య కళా నిలయం చిన్నారులు ఆనందోభరితంగా నృత్య ప్రదర్శన నిర్వహించారు. తదుపరి శాసన సభ్యులు డీవీ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ 2015లో స్థాపించినప్పటి నుండి ఎన్నో కష్టాలు, బాధలు, పడీ, సురేంద్ర, ఈ సంస్థ ను ఒక మంచి స్థితి కి తెచ్చారని,ఒక ఆటో డ్రైవర్‌గా జీవనంసాగిస్తూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమములు చేస్తున్నారని, అభినందనీయమని తెలియజేశారు. కుమార్తె కుమారి లిఖిత ఏర్పాటు చేసిన నృత్య కళానిలయమునకు, నివేశ స్థలం మంజూరు చేయించుటకు నావంతు సహాయ సహకారంత్వరిత గతిన అందిదిస్తానని కరతాళ ధ్వనులమధ్య హామి ఇచ్చారు.రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు మాట్లాడుతూ సామాజిక సేవా తత్పరులు సురేంద్ర కుమార్తె నాట్య గురువు కుమారి లిఖిత అనారోగ్యంతో ఎన్నో కష్టాలు సమస్యలనుండిబయట పడి ఆరోగ్యంతో మనముందు ఉన్నదని, శాసన సభ్యులు నివేసనస్థలం మంజూరు చేయిస్తే, నృత్య కళానిలయం నకు నా ఎంపీ నిధులనుండి నిధులు మంజూరు చేయిస్తానని హర్షధ్వనుల మధ్య హామి ఇచ్చారు. నృత్య కళా నిలయం చిన్నారులు ఆనందో భరితంగ నిరాటంకంగా నిర్వహించిన, నృత్య ప్రదర్శనకు రూ.25వేల చెక్ ను, బీఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ నుండి బహుకరించడం జరిగింది.ఈ సంధర్భముగ సురేంద్ర, కుమారిలిఖిత ప్రశంగిస్తు.. 2015వ సంవత్సం నుండి ఇప్పటి వరకు సంయుక్త సేవా సంస్థ విజయ వంతంగా నిర్వహిస్తున్నమంటే, ఎందరో మహానుభావులు, మనసున్న దాతల, సహాయ, సహకారములతో, విజయవంతం కొనసాగుతుందిఅని వారికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలీపుకుంటున్నామని తెలిపారు.

వ్యాను,బైక్ ఢీ..యువకుడి మృతి

విశాలాంధ్ర - నెల్లూరు : కోవూరు మండలం లోని జమ్మిపాళెం వద్ద ఆదివారం అర్ధరాత్రి వ్యాను మోటార్ బైక్లు ఢీ కున్నాయి, ఈ రోడ్డు ప్రమాదం లో జమ్మిపాళెం గ్రామానికి చెందిన మలపాటి సుధీర్ కుమార్ అనే యువకుడు మృతి చెందాడు. జమ్మిపాళెం వైపు నుంచి నెల్లూరు వైపు వెళుతున్న వ్యాను,తండ్రితో కలసి జమ్మిపాళెం కు వెళుతున్న సుధీర్ మోటార్ బైక్ ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో సుధీర్ అక్కడిక్కడే మృతి చెందగా,మృతుడి తండ్రికి తీవ్రగాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కోవూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడిన వ్యక్తిని చికిత్సకు హాస్పిటల్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో మెకానిక్ నగిరి వేణు మృతి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులో ద్విచక్ర వాహనాల సూపర్ సీనియర్ మేకానిక్ నగరి వేణు మండలంలోని పెనుబర్తి ఓబులాయపల్లి 565 హైవె రోడ్డు పై గోనుఫల్లి నుండి సోమ వారం తెల్లవారి జామున 5 గంటలకు ద్విచక్ర వాహనంపై రాపూరుకు బయలుదేరగా మార్గమధ్యలో పెనుబర్తి ఓబులాయపల్లి 565 హైవె రోడ్డు గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో అతను స్పాట్‌లో చనిపోవటంతో సమాచారం అందుకున్న రాపూరు పోలీస్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజెష్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహన్ని రాపూరు ప్రభుత్వ ఆసుపత్రి తరలించి పోస్ట మార్డన్ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతి చెందిన నగిరి వేణుకు ఇద్దరు అడ పిల్లలు,ఒక అబ్బాయి. పోలిసులు కెసు నమో దు చెసి దర్యాప్తు చెస్తున్నట్లు తెలిపారు.

జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన క్రీడాకారుల్ని అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : నెల్లూరు జిల్లా క్రికెట్ జట్టుకు కావలి కె సి ఏ నుండి 5 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అభినందించారు. అండర్ 19 విభాగానికి సమాధి భార్గవ్,లోకేష్ ఎంపిక కాగ అలానే అండర్ 16 విభాగానికి రిషిత్,నవీంద్ర,యస్వంత్ ఎన్నికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అభినందించి భవిష్యత్తులో క్రికెట్ లో బాగా రాణించి రాష్ట్ర స్థాయిలో కావలికి మంచి గుర్తింపు తీసుకుని రావాలని ఆయన ఆకాంక్షించారు.అలానే కావలి క్రికెట్ అసోసియేషన్ అభివృద్ధికి ఎలాంటి సహకారం అయినా అందిస్తానని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. అలానే విధ్యార్ధుల చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కావలి క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు సిద్దు,క్రికెట్ కోచ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి బకాయిలు వెంటనే వసూలు చేయాలి

విశాలాంధ్ర-కావలి : కావలి ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించిన అంగడి బకాయిలు వెంటనే వసూలు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు.సోమవారం గ్రీవెన్స్ రోజు సందర్భంగా దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి ఇన్‌చార్జ్ ఆర్‌డిఓ సూర్యనారాయణ సింగ్‌కు వినతి పత్రం అందచేసారు.దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి మాట్లాడుతూ కావలిలో గవర్నమెంట్ హాస్పటల్ ఆధ్వర్యంలో 20 అంగళ్ళు దాకా ఉన్నాయని తెలిపారు. ఆషాపులకు సంబంధించి బకాయిలు వెంటనే వసూలు చేసి తీర ప్రాంతాల నుండి వచ్చే పేషంట్‌లు భోజనాలు చేసేందుకు ఒక కాంప్లెక్స్ కట్టాలని అందులో భోజనం చేసుకొనేందుకు సౌకర్యంవంతంగా ఉంటుందని బకాయిలు వసూలు చేసి అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. ఎస్‌సి ఎస్‌టి కార్పొరేషన్ ద్వారా అంగళ్ళ బకాయిలు వసూలు చేసి ఎస్‌సి ఎస్‌టి హాస్టల్స్ అభివృద్ధికి కృషిచేసి నీటి సౌకర్యం, ఇతర సౌకర్యం కల్పించాలని కోరారు. మున్సిపాల్టీలోని చివరి ప్రాంతాలను అభివృద్ధిచేయాలని దాని ద్వారా పేదలకు మంచి జరుగుతుందన్నారు. షాపుల ద్వారా వచ్చే ఆదాయాలు మురికి వాడలకు ఉపయోగించాలని బకాయిలు ఎగొట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్నా చేపట్టినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, కె నరసింహులు, జెడ్డా వాసు, లక్ష్మి నర్సు, పాల్గొన్నారు.

టీడీపీకి ఆప్తుడు మల్లికార్జున యాదవ్

విశాలాంధ్ర-ముత్తుకూరు : తెలుగుదేశం పార్టీకి మండలంలో దీర్ఘకాలిక ఆప్తుడైన మల్లికార్జున యాదవ్‌ను మండల పార్టీ అధ్యక్షులుగా, సౌమ్యుడు అందరిని కలుపుకుని పోయే వ్యక్తి మాజిరెడ్డి శ్రీధర్ రెడ్డిలను మండలం ప్రధాన కార్యదర్శిగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎంపిక చేయడం ఆనందించదగ్గ విషయమని సర్వేపల్లి నియోజకవర్గం మత్స్యకార విభాగం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు తెలిపారు. మండల కేంద్రంలోని మధురానగర్ లో నూతనంగా మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికైన నీలం మల్లికార్జున యాదవ్ ను, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డిలను అక్కయ్య గారి ఏడుకొండలు ప్రత్యేకంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం అక్కయ్య గారి ఏడుకొండలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి మల్లికార్జున యాదవ్ దీర్ఘకాలిక సేవలు అందించారు అన్నారు. పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పార్టీలు వేడకుండా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా తానున్నాను అంటూ దగ్గరుండి వారికి జరిగిన అన్యాయాలను ఎదిరిస్తూ ఉండేవాడు అన్నారు. అయితే పార్టీలో దొరకాలకంగా మండల కార్యదర్శిగా పనిచేసిన నీలం మల్లికార్జున యాదవ్ తొలిసారిగా మండల పార్టీ అధ్యక్ష పదవి చేపట్టారున్నారు. అలాగే బీసీలకు ఇవ్వడం వల్ల బీసీ సామాజిక వర్గంలో పార్టీకి ఆదరణ పెరిగింది అన్నారు. గతంలో ఏ పార్టీ కూడా బీసీలకు మండల పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చిన దాఖలు లేవన్నారు. దీంతో బీసీలపై తెలుగుదేశం పార్టీకి ఉన్న అభిప్రాయం వ్యక్తం అయిందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బీసీలకు సమన్యాయం చేశాడని ప్రస్తుతం సర్వేపల్లి నియోజకవర్గం లోని బీసీలు చర్చించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు బో లిగర్ల శ్రీను, సుంకర శ్రీనివాస్ యాదవ్, తాళ్లపూడి,సుధీర్ యాదవ్, నాగార్జున యాదవ్, శంకర్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.